నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం | 19 జనవరి 2025 | పేజీలు 8

## బీజేపీలోకి చేరిన వైసీపీ నేత రవిచంద్రారెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్‌ల సమక్షంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్పోక్స్‌పర్సన్ కె.రవిచంద్రారెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రవిచంద్రారెడ్డికి బీజేపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఘనం.. నేడు దైన్యం

- వైసీపీ హయాం నుంచి ఆదరణ కరువు
- సచివాలయ వ్యవస్థతో నిర్వీర్యం
- కూటమి ప్రభుత్వంలోనూ అదే తంతు..
- ఇదీ మీ-సేవ కేంద్రాల దుస్థితి

నాడు మీసేవ కేంద్రాలు ఓ వెలుగును చూపించాయి. ప్రస్తుతం వాటి పరిస్థితి దైన్యంగా మారింది. వైసీపీ పాలన నుంచి ఆదరణ కరువైంది. సచివాలయ వ్యవస్థతో మీసేవ కేంద్రాల పరిస్థితి నిర్వీర్యమైపోయింది. కూటమి ప్రభుత్వంలోనైనా తిరిగి పునరావృతం అవుతాయనుకున్న ఆశలు ఆవిరవుతున్నాయి. **వివరాల్లోకి వెళ్తే..**




***మర్రిపాడు, మేజర్‌న్యూస్ :***

2011వ సంవత్సరంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్, టీసీఎస్ భాగస్వామ్యంలో మీసేవ కేంద్రాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2014లో చంద్రబాబు అధికారంలో వచ్చాక వీటి ప్రాధాన్యత పెరిగింది. పరిమితంగా ఉన్న సేవ లను 350 వరకు పెంచారు. దీంతో మీసేవ కేంద్రాలు కీలకంగా మారాయి. ఆపరేటర్లకు చేతినిండా పని ఉండేది. వారి జీవితం సాఫీగా సాగేది.

నాడు ఏ సర్టిఫికేట్ కావాలన్నా.. మీసేవ కేంద్రాల వద్దకు పరుగులు తీసేవారు. విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలు, బర్త్, డెత్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, భూరికార్డులు అయిన అడంగల్, వన్ బీ, నీటి పన్ను, విద్యుత్, టెలికాం బిల్లులు చెల్లించాలన్న ఆ కేంద్రాలే గుర్తుకు వచ్చేవి. అవన్నీ గత టీడీపీ ప్రభుత్వం హయాంలో జరిగాయి. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ మీసేవ కేంద్రాలను నిర్వీర్యం చేసింది. సచివాలయ వ్యవస్థతో ఈ కేంద్రాలు ఆదరణ కోల్పోయాయి.

దీంతో ఆపరేటర్లు అటు కేంద్రాలను నడపలేక.. ఇటు మూయలేక అయోమయంలో పడ్డారు. నేడు మీసేవ కేంద్రాలు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.

### సచివాలయాల రాకతో నిర్వీర్యం..

2019లో గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాక మీ సేవ కేంద్రాలు నిర్వీరమయ్యాయి. ప్రభుత్వ సేవలన్నీ సచివాలయంలోనే అప్లోడ్ చేయాలని అధికారులు ఆదేశించారు. దీంతో ప్రతిఒక్కరూ సచివాలయాల బాటపట్టారు. మీసేవ కేంద్రాలకు వెళ్లేవారే కరువయ్యారు. గతంలో రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ఎన్కం బరన్స్ సర్టిఫికెట్లు, ఆస్తులుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు, ఆస్తులు, వ్యవసాయ భూముల కొనుగోలులో ముటేషన్ పత్రాలు కూడా మీసేవ కేంద్రాల్లో జారీ చేసేవారు. సచివాలయాల రాకతో అవన్నీ మాయమైపోయాయి. ఆదాయం లేక ఈ కేంద్రాలను కొందరు

-మిగతా 2లో

## ఎస్పీని కలిసిన నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌ను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు చక్కగా కృషి చేస్తున్నారని ఎస్పీని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొచ్చేలా, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్‌ను చేరువ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



2లో

### పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో

# జీవితంలో భాగం కావాలి

- స్వచ్ఛతతోనే ఆరోగ్యం, ఆనందం
- నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'లో భాగంగా భారీ ర్యాలీ
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు, ప్రజా ప్రతినిధులు



స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలిపేలా స్వచ్ఛాంధ్ర స్థాపనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

లోపల పేజీలో

# తెలుగుజాతి ఖ్యాతి.. ఎన్టీఆర్

- స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ఎంపీ వేమిరెడ్డి, అబ్దుల్ అజీజ్
- వర్థంతి సందర్భంగా ప్రత్యేక రక్తదాన శిబిరం ఏర్పాటు
- మహిళలకు ఆస్తిలో హక్కు చట్టం తెచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించారు
- సంక్షేమ పథకాలకు ఆద్యులు ఎన్టీఆర్



***నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :***

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నో సంక్షేమ పథకాలకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆద్యులని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వాఖ్యానించారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని

-మిగతా 2లో

# పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

- స్వచ్ఛతతోనే ఆరోగ్యం, ఆనందం
- నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి
- 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్'లో భాగంగా భారీ ర్యాలీ
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు




*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

స్వచ్ఛతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలిపేలా స్వచ్ఛాంధ్ర స్థాపనలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా శనివారం ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్‌తో కలిసి నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ నుండి మద్రాస్ బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ముందుండి ర్యాలీ ప్రారంభించగా, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 722 గ్రామ పంచాయతీలతో పాటు అన్ని మున్సిపల్ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ప్రత్యేకంగా జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ఉండాలన్నారు. మునిసిపల్, పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులు ప్రతిరోజూ వారి విధులు నిర్వహిస్తూనే ఉంటారని, అయితే సమాజంలోని అన్ని వర్గాలు మన ఇంటిని, మన ఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారంనాడు ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా, ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు.

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి పరిశుభ్రతను పాటించాలన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన పిల్లలే ముందుకు తీసుకెళ్తారన్నారు. వచ్చే మార్చి 31 నాటికి జిల్లాలో ఏ ఒక్క మారుమూల గ్రామంలో కూడా బహిరంగ బహిర్భూమి లేకుండా చూడాలని, ఇది అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. పరిశుభ్రత ఎక్కడ ఉంటే ఆరోగ్యం అక్కడ ఉంటుందని, ఆరోగ్యం ఉన్న చోట సంతోషం, సంపద రెండూ ఉంటాయన్నారు. స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని, ముఖ్యంగా చదువుకున్న యువత చొరవ తీసుకొని స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన కల్పించాలని కోరారు. ఓడీఎఫ్‌పై గ్రామస్థాయిలో ఆయా అధికారులు, కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతీయులు మరుగుదొడ్లను ఉపయోగించి స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సిద్ధిస్తుందన్నారు. మన ఒంటిని, ఇంటిని, ఊరిని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి వచ్చి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరెడ్డి వినోద్‌రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఖ్యాతి.. ఎన్‌టీఆర్

*(మొదటి పేజీ తరువాయి)*



రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి నెల్లూరు మినీ బైపాస్‌లోని తెలుగుదేశం కార్యాలయంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో పరిచయం అక్కరలేని పేరు ఏదైనా ఉందంటే అది ఎన్‌టీఆర్ అనే మూడు అక్షరాలేనన్నారు. తెలుగుదేశం పార్టీతో బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత పెరిగిందన్నారు. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం పార్టీ పెట్టి 9 నెలల వ్యవధిలో అధికారంలోకి వచ్చిన ఘన చరిత్ర ఆయనదన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి రెండిటినీ సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. తాతకు మించి ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో నారా లోకేష్ ముందుకెళుతున్నారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పని చేయటం గర్వకారణమని, ఎన్టీఆర్ నినాదమైన ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయంను అందరూ పాటించాలని కోరారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాకుండా నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు. రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్‌ను హేళన చేశారని, కానీ ఆయనే తెలుగు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని గుర్తు చేశారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు. నవ్యాంధ్రప్రదేశ్‌లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని చెప్పారు.

నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే అందరూ కొనసాగించారని, ఎన్టీఆర్ రాజకీయ వారసుడిగా చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఎన్టీఆర్ అనే వ్యక్తి యుగపురుషుడని, కోటి సభ్యత్వాలను ఆయన మనవడు నారా లోకేష్.. ఎన్టీఆర్‌కు అంకితం చేశారన్నారు. టీడీపీని లేకుండా చేస్తామని ఎంతో మంది ప్రగల్భాలు పలికి చివరికి ఏమి చేయలేకపోయారని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు ఘనం.. నేడు దైన్యం

*(మొదటి పేజీ తరువాయి)*




మూసేశారు. మరి కొందరు మోయలేక నడపలేక అయోమయంలో ఉన్నారు.

**కూటమి ప్రభుత్వంలోను అంతే..**

గత ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో లోకేష్ ను మీసేవ ఆపరేటర్లు కలిశారు. మీ సేవలో కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కూటమి ప్రభుత్వం వస్తే సచివాలయ వ్యవస్థ రద్దు చేస్తారని ఊహాగానాలు వినిపించాయి. అదే జరిగితే ఈ కేంద్రాలు పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయని నిర్వాహకులు భావించారు. అధికారంలోకి వచ్చిన పరిస్థితుల్లో ఇలాంటి మార్పు లేదు. దీంతో నిర్వాహకులు అప్పుడు ఇప్పుడు అంతేనంటూ పెదవి విరుస్తున్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ పరిధిలోని 33వ డివిజన్ పొదలకూరు రోడ్డులో నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని స్థానిక టీడీపీ నేతలు మన్నెం పెంచల్‌నాయుడు, హజరత్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘననివాళులర్పించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలుగు జాతి కీర్తిప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా ఎలుగెత్తి చాటిన కారణజన్ముడు అన్న ఎన్టీఆర్ అన్నారు. అనంతరం డివిజన్ ఇంచార్జి హజరత్ నాయుడు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బుజ్జయ్య నాయుడు, రమేష్ నాయిడు, అనంతనేని బాబు, శ్రీనివాసులు, బలరాం నాయుడు, నాని, రాజేష్, రమణయ్య, ఆనంద్, మౌలాలి, నిర్మలమ్మ, కళ్యాణి, ప్రసాద్, పెంచలయ్య, జనార్ధన్, బాబీ, మురుగ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనగర్ ఎస్ఐగా పుల్లారెడ్డి



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** బాలాజీనగర్ ఎస్ఐగా ఎం.పుల్లారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నగర డీఎస్పీ శ్రీనివా సులురెడ్డి, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ కె.సాంబశివరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. పుల్లారెడ్డి గతంలో నెల్లూరు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్‌లలో పనిచేశారు.

## రైల్వే డీఎస్పీగా మురళీధర్

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రైల్వే డీఎస్పీగా జి.మురళీధర్ నియమితులైయ్యారు. 1991బ్యాచ్‌కు చెందిన మురళీధర్ పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ.. శుక్రవారం రాత్రి జరిగిన బదిలీల్లో నెల్లూరు రైల్వే డీఎస్పీగా నియమితులైయ్యారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**జలదంకి, మేజర్‌న్యూస్ :**

పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా తెలిపారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తన సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు కొంత సమయం కేటాయిస్తూ పచ్చదనంతో కూడిన వాతావరణం ఉండేటట్లు మొక్కలు నాటామన్నారు. మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకుని ఆహ్లాదకరమైన వాతావరణంలో జీవించటం ఆనందాయకమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అనేక రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. గతంలో గ్రామాల్లో చాలా పరిశుభ్రమైన గాలి, వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగదల కారణంగా చెత్తపెరిగి ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికి తెలిసిందే నన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలనే మంచి ఆలోచన అందరిలో ప్రేరేపితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిట్రగుంటకు పూర్వ వైభవం తీసుకొస్తాం.. : కావలి ఎమ్మెల్యే



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బిట్రగుంటకు పూర్వ వైభవం తీసుకొస్తానని, అందరి చూపు బిట్ర గుంట వైపు ఉండేలా చేస్తానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బోగోలు పంచాయతీ కుమ్మరి వీధిలో యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు యువత ఘన స్వాగతం పలికారు. ముగ్గుల పోటీలు, వంటల పోటీల్లో పాల్గొన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోగోలు విశ్వనాధరావు పేట అనుసంధానం అయ్యేలా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కుమ్మరి వీధి గేట్‌ను అండర్ పాస్‌గా ప్రారంభించనున్నామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి బీద రవిచంద్ర సహకారంతో రైల్వే అను బంధ పరిశ్రమలు బిట్రగుంటకు తీసుకొస్తామని తెలిపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం బోగోలులో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని, బోగోలులో త్వరలో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కూడా చేపట్టనున్నామ న్నారు. బోగోలులోని హిందూ స్మశానంను అభివృద్ధి చేస్తానని, కుమ్మరి వీధి నుండి చెరువు గుండా చెంచులక్ష్మీపురం గ్రామం వెళ్ళడానికి బ్రిడ్జినీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, చిలకపాటి వెంకటేశ్వర్లు, బోగిరి యోహాను, బోగిరి ప్రభాకర్, సుధీర్, గోచిపాతల సంజయ్, సుభాని భాష, ఆవులు సురేష్, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కోడూరు శ్రీనివాసులరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పెనుబర్తి, వావిలేటిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం పెనుబర్తి, వావిలేటిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వ్యవసాయాధికారిణి పి.సత్యవాణి రైతులతో మాట్లాడుతూ.. వరిలో జింకు దాతువు యొక్క ఉపయోగాన్ని వివరించి జింకు లోప నివారణ చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో పంట నమోదు ప్రక్రియ జరుగుతుందని పంట నమోదు వలన వ్యవసాయ శాఖ ద్వారా అందించే పథకాలకు అర్హత పొందవచ్చు అని కావున రైతులందరూ తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలియజేసారు. సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సజీ వరి సాగులో నీటి యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు, లక్ష్మీ మాధవి, మండల వ్యవసాయ ధికారి నాగమోహన్, గ్రామ వ్యవసాయ సహాయకులు అభిలాష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నా వంతు ప్రయత్నంలో స్వచ్ఛ ఆంధ్ర సాధిస్తాం..

## ప్రతిజ్ఞ చేయించిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆశయ సాధనలో భాగస్వామ్యం అవుతూ స్వచ్ఛ ఆంధ్ర సాధిస్తామని సాధిస్తామని జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి బ్రహ్మదేవి గ్రామపంచాయతీ అధికారులతోపాటు గ్రామస్తులు చేత ప్రతిజ్ఞ చేయించినారు. శనివారం ఈ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా డిపిఓ హాజరయ్యారు. అధికార పార్టీ బ్రాహ్మణ సంఘం నాయకులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అధికారులు చేశారు. ఆయనతోపాటు అధికార పార్టీ నాయకులు దయాకర్, లక్ష్మీప్రసాద్, గోపాలయ్య, మధుసూదన్ రెడ్డి, అంకయ్య, సర్పంచ్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి లెనిన్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. మొక్కలు కూడా నాటి చెత్తకుండీలు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా నూర్ షా వలి గంధ మహోత్సవ వేడుక



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరులోని సయ్యద్ నూర్ షా వలి దర్గా నందు 46వ గంద మహోత్సవ వేడుకలను దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. దర్గా పరిసర ప్రాంతాలన్నీ విద్యుత్ దీపాలంకరణ, ప్రత్యేక పుష్ప అలంకరణలతో వెలిగిపోతున్నాయి. ఈ సందర్భంగా దర్గా ముతావలి షేక్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ.. గత 46 సంవత్సరాలుగా దర్గా నందు గంధం నిర్వహిస్తున్నామని కడప పీఠాధిపతి సయ్యద్ ఆరీ ఫుల్లా హుస్సేని సధివింపులు ఇస్తారని, అనంతరం గందం పంచిపెడుతారని, అన్నదాన కార్యక్రమం ఉంటుందని, రాత్రి అంతా జాగారం ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు వుంటాయని తెలిపారు.

## నరసింహస్వామి దేవస్థానం నందు పరిశుభ్రత

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు శనివారం స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్యనిర్వహణాధికారి మౌఖిక ఆదేశాల మేరకు దేవస్థాన ప్రాంగణం, ఏడు కోనేర్లు, దేవాలయ పరిసర ప్రాంతాలను ఆలయ సిబ్బంది, ఆలయ పారిశుధ్య కార్మిక సిబ్బంది పరిశుభ్రం చేయడం జరిగిందని ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.



## ఘనంగా ఎన్టీఆర్‌కి నివాళులు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ ఆవరణలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా స్థానిక తెదేపా నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు దందోలు. వెంకటేశ్వర్లు రెడ్డి, హరి కృష్ణా రెడ్డి, సీనియర్ ముఖ్య నాయకులు నల్లవడ్ల వెంకటరమణ రెడ్డి, మధు రెడ్డి, శ్రీహరి రెడ్డి, పరందంరెడ్డి, బాల కృష్ణా రెడ్డి, ఆరిఫ్, సయ్యద్ సాయిద్. సికీంద్ర భాయ్, అంజాద్, ఏపూరు నాయకులు రమణారెడ్డి. కృష్ణారెడ్డి, కూటమి నాయకులు, జనసేన కస్తూరమ్మ, వేమయ్య, నివాస్, బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు రాజారెడ్డి, సాయి, రాజా, రాజా పెంచలనర్సయ్య, రమేష్, పుల్లయ్య. చంద్రయ్య. రమణయ్య, తుమ్మాయ్ సర్పంచ్, చంద్ర మోహన్, గంగిశెట్టి, వెంకటేశ్వర్లు. సుధాకర్ శెట్టి, గోనుపల్లి, తెగచర్ల గ్రామ నాయకులు, కార్యకర్తలు మహిళ అధ్యక్షులు రాలు, రమణమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొల్లకందుకూరులో ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా గొల్లకందుకూరు గ్రామంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అనంతరం వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. అదేవిధంగా నెల్లూరు రూరల్ మండలం పరిధిలోని గొల్లకందుకూరు గ్రామంలో 11వ రోజు ప్రారంభమైన గడపగడపకు ప్రతి ఇంటిలో హారతి ఇచ్చి, నుదుటున మహిళలు తిలకం దిద్దారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని తెలియజేశారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో మజ్జిగ పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం మండల పార్టీ నాయకత్వం మండల కేంద్రంలో నిర్వహించింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, నాయకులు షఫీ, ఏడుకొండలు, నాగార్జున, శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలోనే పేదలకు మంచి జరిగిందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత టిడిపికి ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

● రాష్ట్రాన్ని ప్రగతిపథంలో చంద్రబాబు నడిపిస్తున్నారు.. ● రక్తదానం చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య





**కావలి, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ సేవలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు కావలి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గల ఎన్టీఆర్ విగ్రహానికి, వైకుంఠపురం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రక్తదానం చేసి అందరినీ రక్తదానం చేసేలా ప్రేరేపించారు. ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి వంశాభిమానులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్టీఆర్ వర్ధంతి రోజున నేను రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు అని అన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేసింది, తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు సహకారంతో, టీఆర్ స్ఫూర్తితో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాల సాధనలో ప్రభుత్వానికి సహకరించండి

**నూనె మల్లికార్జున్ యాదవ్, యండ్రపల్లి అనుదీప్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో వారం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నేడు నెల్లూరు నగరంలోని విఆర్‌సి గ్రౌండ్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జనసేన నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, నగర నాల్గవ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు యండ్రపల్లి అనుదీప్ రెడ్డి పాల్గొని, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని మనమందరం కూడా ఈ కార్యక్రమానికి సహకరించి చెత్త కుప్పలు లేని సమాజంగా మన ఇంటి దగ్గర మనం పని చేసే దగ్గర శుభ్రతలతో ఉంచుకుంటూ స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుకుందామని అనుదీప్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ జనసేన అధ్యక్షులు గుత్తి శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు మనోజ్, స్థానిక జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.. భారీగా అన్నదాన కార్యక్రమం




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్ర మైన ఏఎస్ పేట బస్టాండ్ సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఎస్ పేట బస్టాండ్ లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి సీనియర్ నాయకులు మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, జిల్లా మాజీ యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు మాజీ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి నంది వివేకానంద రెడ్డి మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఆయన తీసుకువచ్చిన సంస్కరణలును కొనియాడారు దేశంలో సంక్షేమ పథకాలకు ఆద్యుడని దేశానికి సంక్షేమం అంటే తెలియని రోజుల్లో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసిన మహానుభావుడని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల స్థితిగతులను అర్థం చేసుకున్న వ్యక్తి ఎన్టీ రామారావు అని తెలిపారు. రూపాయికి కిలో బియ్యాన్ని పెన్షన్లను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్కి దక్కిందని పేర్కొన్నారు. తెలుగుజాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని కొనియాడారు అనంతరం భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కంచర్ల శ్రీహరి నాయుడు, మాజీ మండల ఉపాధ్యక్షులు దేవరాల హజరతయ్య, షేక్ జిలాని బాష, పెద్ద అబ్బీపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, రాజవోలు సర్పంచ్ గొల్లప్రోలు నరసయ్య, పొనుగోడు సర్పంచ్ పద్మయ్య, వేల్పుల గుంట సర్పంచ్ వెంగయ్య పైడి శ్రీనివాసులు నాయుడు, మధుసూదన్ నాయుడు, షేక్ ఖాదర్ బాషా, షేక్ అఫ్జల్, దలువాయి వెంకటేశ్వర్లు, చెవుటూరి సురేష్ బాబు, జనార్దన్ రెడ్డి, ఏ.కృష్ణారెడ్డి చంటి రమణారెడ్డి ఎన్టీఆర్ అభిమానులు, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి : డాక్టర్ జ్యోతి రాణి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి రాణి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీ ఆవరణలోనే చెత్తాచెదారాలను తొలగించారు. డాక్టర్ జ్యోతి రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిహెచ్సి ఆవరణలో సిబ్బందితో కలిసి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో షేక్ షఫీ ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధి కేసులను గుర్తించండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం చీర మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఇంటింటా సర్వే నిర్వహించి కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలని పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ బి.జ్యోతిరాణి తెలిపారు. శనివారం చిరమణ పీహెచ్సీలో ఆశా కార్యకర్తలకు కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి రాణి మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటా తిరిగి కుష్టి వ్యాధి పై సర్వే నిర్వహించి కేసులను గుర్తించాలని సూచించారు. ఈనెల 20వ తేదీ నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు ఈ సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ హెచ్వో షేక్ షఫీ ఎంఎల్‌హెచ్‌పిలు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-సుందర ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు, జిల్లా ఉన్నతాధికారులు సూచనల మేరకు శనివారం సైదాపురం మండల కేంద్రం నందు స్వచ్ఛ ఆంధ్ర– సుందర ఆంధ్ర నినాదంతో "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని శ్రీయుత ఎంపీడీవో వారి ఆదేశానుసారం నిర్వహించారు. మొదట గవర్నమెంట్ హాస్పిటల్ కూడలి వద్ద మహిళలు మండల ప్రజలు మానవహారంగా నిలుచుని అందరూ నినాదాలు చేస్తూ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, బహిరంగ మల విసర్జనను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రజలకు అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈఓ పీఆర్ అండ్ ఆర్డి రాఘువేంద్ర, వెలుగు ఏపీయం చంద్రశేఖర్, ఉపాధి హామీ ఏపీవో చంద్రయ్య,పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్రమోహన్, వెలుగు సీసీలు, వీవోయేలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవలు దేశానికే ఆదర్శం

## మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి





**జలదంకి, మేజర్‌న్యూస్ :** దివంగత నేత, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని, ఆయన దేశానికి చేసిన సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జలదంకి మండల తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి పేర్కొన్నారు. శనివారం జలదంకి మండలం చామదుల గ్రామంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చామదుల గ్రామంని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల అభ్యున్నతి కోసం సినీ రంగం నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించి ఆనతి కాలంలోనే రాజకీయ పార్టీ స్థాపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన రాష్ట్రానికిచేసిన సేవలుగా భావితరాలకు గుర్తుండిపోయేలా చేశాడని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల బియ్యం పథకం, దేశ చరిత్రలో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు.ఆయన స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సగాలని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ ప్రజలకు చేసిన సేవలు ప్రతి ఒక్కరి గుండెల్లో బలంగా ముద్ర వేసుకున్నాయని వివరించారు. ప్రస్తుతం ఆయన స్ఫూర్తితో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకెళ్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబునాయుడు పాలన సుభిక్షంగా ఉందన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను అక్రమాలను ఎండ కడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేషలు ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజల కోసం కష్టపడుతున్నారని చెప్పారు. అనంతరం చామదుల్లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల సందర్భంగా తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు జనసేన, బిజెపి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను టిడిపి శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు శాఖమూరి నారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసినటువంటి సేవలను గుర్తు చేసుకున్నారు. పార్టీని స్థాపించినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు చేసినటువంటి సేవలను కొనియాడారు. అప్పటి నుంచి నేటి వరకు రాష్ట్ర ప్రజలకు పార్టీ అందిస్తున్నటువంటి పరిపాలనను చర్చించారు. అలాగే మండల పరిధిలోని పీ కండ్రిక గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీంతోపాటుగా తిక్కవరం, బూదవాడ, చిన్నమాచనూరు గ్రామా ల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి శ్రేణులు నివాళులర్పించారు. చిన్నమాచ నూరులో రక్తదాన శిబిరం అన్నదాన కార్యక్రమా లు నిర్వహించగా, మర్రిపాడు, తిక్కవరం గ్రామా ల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు గాలి బోయిన లక్ష్మీనరసయ్య, కర్రావుల శ్రీనివాసులు, ఎలగాల వెంకటేశ్వర్లు, యర్రగంగు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు నాయుడు, పాలెం పోలయ్య తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'కార్యక్రమాన్ని ఏఎస్ పేట మండల ఎంపీడీవో ప్రసన్న కుమారి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించు నిమిత్తం ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం అన్ని గ్రామ పంచాయతీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల ఒక కార్యక్రమంతోపాటు 12నెలల పాటు వివిధ కార్యక్రమాలు ఈ ప్రోగ్రాంకిందచేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## ‣ అడిషనల్ ఎస్పీ సౌజన్య



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం తెలిపారు.జిల్లా పోలీసు కార్యాలయం, క్యాంప్ కార్యాలయం, ఎస్‌బీ, జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లలో క్లీన్ అండ్ గ్రీన్ స్వయంగా అధికారులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పిచ్చి మొక్కలను, పచ్చికను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సమాధుల పంచాయితీ కార్యదర్శి బి.బుజ్జమ్మ తెలిపారు. శనివారం చామదుల స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పంచాయతీ సర్పంచ్ పి.సీతారావమ్మ, పంచాయతీ సిబ్బంది, వీఆర్వో మణికంఠ, వీఆర్ఏలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి బుజ్జమ్మ మాట్లాడుతూ.. గ్రామంలో జ్వరాలు రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో పారిశుధ్య పరంగా ప్రతి వీధిలో బ్లీచింగ్ చల్లించి పారిశుధ్యం పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు మునగాల తిరుమలరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి మూడవ శనివారం జనవరి 18న జిల్లా సహకార శాఖ అధికారి బి.గురప్ప ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర పరిశుభ్రత పచ్చదనం, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నెల్లూరు కలెక్టరేట్ నందు జరిగింది. డిసిఓ గురప్ప, కార్యాలయ సిబ్బంది అందరూ కలిసి కార్యాలయపు పరిసరాలు శుభ్రపరిచినారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ పచ్చదనం కొరకు మొక్కలు నాటారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల నందు సహకార శాఖ కార్యాలయాల నందు ఈ కార్యక్రమం నిర్వహించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు అసిస్టెంట్ రిజిస్ట్రార్లు శ్రీలత, ఉమామహేశ్వరి సీనియర్ ఇన్స్పెక్టర్ రసూల్ ఖాన్, టీవీ గాయత్రి, విజయలక్ష్మి తదితర సిబ్బంది పాల్గొన్నారని జిల్లా సహకారశాఖ అధికారి తెలియజేశారు.

# ఎన్టీఆర్‌కి ఘన నివాళి : టీడీపీ నాయకులు

**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం బస్టాండ్ సెంటర్లో మండల నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి తారక రామారావుకు నివాళు లర్పిస్తూ టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. తెలుగు రాజకీయాల తోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందమూ రి తారక రామారావు సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను నెల కొల్పారు. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే సృష్టించారు. 13 యేళ్ల రాజకీయ జీవితంలో 4 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఆంధ్రప్రదేశ్‌గా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుంది. ఎన్టీఆర్ రావడంతో రాజకీయాల్లో సినీ నటులకు విలువ పెరిగింది. ఆయన కంటే ముందు కొంత మంది నటులు పొలిటికల్‌గా రాణించారు. ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేతగా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్రసంచలనం సృష్టించింది. అద్వానీ మిగతా నాయకులకు రథయాత్రలకు ఎన్టీఆర్ యాత్ర ప్రేరణగా నిలిచింది.



### ఎన్టీఆర్ ప్రసంగాల్లో తొలి పలుకులు గుర్తు చేసుకుంటూ

'సినిమా వాళ్లను చిన్నచూపుతో చూడకండి.. ఏదో ఒక రోజు వారు ప్రపంచాన్నే మార్చేయగలరు' అన్న ఆంగ్ల రచయిత బెర్నాడ్ షా మాటలను నిజం మహనీయుడు ఎన్టీఆర్ వర్ధంతి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ప్రసంగాల్లో తొలి పలుకు అభిమానులు సర్మించుకుంటున్నారు. 'తెలుగు జనతకు వందనం.. తెలుగు యువతకు అభివందనం.. తెలుగు మమతకు అభినందనం.. తెలుగు జాతికి శుభాభివందనం' అనే మాటలు తెలుగోడి సత్తాను జగమంతా చాటిందని గుర్తు చేసుకుంటున్నారు.

### టీడీపీ పార్టీని ప్రారంభించడానికి గల కారణాలను గుర్తు చేసుకుంటూ

సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన సీనియర్ ఎన్టీఆర్ పరిపాలనలో సమూల మార్పులకు ఆద్యుడు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. తెలుగు నేతలను, తెలుగు వారిని చులకనగా చూస్తున్నారనే కారణంతో తెలుగోడి ఆత్మాభిమానం చాటాలనే లక్ష్యం పెట్టుకున్నారు. దానిలో భాగంగానే 1982లో తెలుగు దేశం అని పేరుతో పార్టీని స్థాపించారు. 1983లో తెలుగు నేలపై మొట్టమొదటి కాంగ్రెసేతర సీఎంగా ఎన్నికై ఉమ్మడి ఏపీలో నవశఖానికి నాంది పలికారు అని సైదాపురం టిడిపి మండల నాయకులు కట్ట మోహన్ కృష్ణారెడ్డి. సుబ్రహ్మణ్యం రాజు సుబ్రహ్మణ్యం నాయుడు రమణ నాయుడు,వెంకటేశులు నాయుడు, మేకల కృష్ణం నాయుడు, కోటయ్య, దయాకర్ రెడ్డి,రాజశేఖర్ రాజు, రాఘవరెడ్డి, కిరణ్ ఇదితర నాయకులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు, ప్రజానాయకుడు ఎన్టీఆర్

- సంక్షేమాల, సరికొత్తవిధానాల సృష్టికర్త
- దేపూరులో ఘనంగా వర్ధంతివేడుకలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సినీరంగంలో విభిన్నపాత్రలద్వారా ప్రేక్షకులకు వినోదం అందించడంతోపాటు సమాజానికి సందేశమిచ్చిన యుగపురుషుడు, రాజకీయాల్లో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9నెలలకే అధికారంచేపట్టి రికార్డుసృష్టించిన ప్రజానాయకుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్‌టిరామారావు అని ఆత్మకూరు మండల తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలస్థాయిలో దేపూరులో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్టీయార్ చిత్రపటానికి మండల తెలుగుదేశం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం దాదాపు 1000మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేతా విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పలువురు ఆయనతోపాటు పలువురు నాయకులు ప్రసంగించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తెలుగువారిపేరుతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అచిరకాలంలోనే అధికారం పొంది అనేక వినూత్న సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి అనేక సంస్కరణలు తెచ్చిన మహానాయకుడు ఎన్‌టి రామారావు అని వారు కొనియాడారు. జాతీయస్తాయిలో ఆయన నాయకత్వం వహించారని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయస్తాయిలో ఇనుమడింపజేశారని, రాష్ట్రంలో ఆనాడే పేదలకు 2రూపాయలకే కిలోబియ్యం, పక్కాగృహాలు, జనతా వస్త్రాలు అందించి అందరికి కూడూ, గుడ్డ, గూడు అందించిన మహానుబావుడని కొనియాడారు. నూతన మాండలికవిధానం, ఏకగవాక్షవిధానం అమలుచేశారని, మహిళకు ఆస్థిలో సమానహక్కు కల్పించారని, మద్యపాన నిషేధం విధించి అమలుచేశారని, ప్రజలు నానాఅవస్థలుపడుతున్న పటేల్,



పట్వారి వ్యవస్థలను రద్దుచేసిన ఘనత ఎన్టీయార్‌దేనని వారు పేర్కొన్నారు. అటు సినీరంగంలో, ఇటు రాజకీయరంగంలో అద్వితీయప్రతిభ, అనూహ్యసేవానిరతి కలిగిన నేతగా చరిత్రలో నిలిచి అందరికి చిరస్మరణీయుడయ్యారన్నారు. ఆయన అక్ష్యసాధనకు పార్టీ బాధ్యతలు తన భుజస్కందాలపై వేసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేషకృషి సాగిస్తూ అశేషప్రజాదరణ పొందారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మద్దినేని నారాయణ(జిల్లా తెలుగురైతుకార్యదర్శి), కొపోల్లు రమణమ్మ (తెలుగుమహిళ జిల్లా అధికారప్రతినిధి, టిడిపి నాయకులు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, రావిళ్ళ వెంకటేశ్వర్లు (సర్పంచ్), తూమాటి తిరుపతినాయుడు, ఎన్.పెంచలనాయుడు, కర్నం వెంకటసుబ్బయ్యనాయుడు, సిద్దవటం ఆదిశేషారెడ్డి, దొడ్ల సుమన్, తూమాటి శేషయ్యనాయుడు, దొడ్ల రమేష్, ఆదిశేషయ్య, వల్లూరు వెంకటరమణారెడ్డి, కొండ్రెడ్డి రమణారెడ్డి, షేక్ ఖాజావలి, పటాన్ సాబ్జాన్‌ఖాన్, ఇప్పగుంట పెంచలయ్య (సర్పంచ్), చెవుల వెంకటేశ్వర్లు, మంతు యానాదిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జబ్బార్‌ఖాన్, ఏలూరు కిరణ్, పేర్నాటి మాల్యాద్రిరెడ్డి, వైద్యుల జయరామిరెడ్డి, ఎం.వి.చలమయ్య, మస్తాన్‌వలీ, మండలంలోని పలుగ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై శాఖల వారీగా సమీక్ష



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం నందు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. శనివారం ఎంపీపీ సుగుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అజెండా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ శాఖల పనితీరు, అభివృద్ధి పనుల పైన సమీక్ష చేశారు. ఎంపీడీవో నాగమణి ఎంపీపీ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి శాఖల వారీగా ప్రగతి నివేదికను సభ ముందు ఉంచారు. జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరు కావడం జరిగింది. ఈ నేపథ్యంలో అధికారులు సమగ్రంగా నివేదికను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ అయిపోయింది..

- సందడి ఆగిపోయింది.. పల్లె మూగపోయింది..



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పిల్లల కేరింతలతో కళకళలాడిన పొలం గట్లు దీనంగా చూస్తున్నాయ్. వీధి చివర వరకు చెయ్యి ఊపి టాటా చెప్పిన అమ్మ మనసులో బాధ కొండంత అయింది.. జేబులో డబ్బులు పెట్టి 'జాగ్రత్త రా నాన్న!!' అంటూ తిడుతూ జాగ్రత్తలు చెప్పే నాన్న నోట మాట లేదు.. సందడి అంతా మాదే అంటూ పాటలు పాడిన హరిదాసులు చెదిరిపోయారు.. పందెం కోళ్ల బరులు సర్దేశారు.. సెలవులు ముగించుకుని పట్టణానికి బయలుదేరిన విద్యార్థులు ఏదో కోల్పోయిన భావనలో ఉన్నారు. ఇన్ని నాళ్ళు ముగ్గులతో కళాకళలాడిన వీధులు ఇప్పుడు అవే రధాల ముగ్గులతో టాటా చెప్తున్నాయి. అయినా సరే మీ కోసం ఈ పల్లెటూరు ఎదురు చూస్తూ ఉంటుంది.. ఆ కేరింతలు మళ్ళీ వస్తాయిలే అన్న భరోసాతో మీ కోసం వేచి చూస్తూ ఉంటుంది.. ఎక్కడికెళ్లినా ఈ పల్లెటూరుని మరువకండి.. మన మూలాలు బలంగా ఉండాలి.. మన పల్లెటూరు బాగుండాలి.. ఎందుకాంటే పల్లెలే దేశానికీ పట్టుకొమ్మలు.. జాగ్రత్తగా వెళ్లి రండి. ఇక్కడ మీ కోసం కొన్ని ప్రాణాలు ఎదురు చూస్తున్నాయ్.. ఎక్కడెక్కడ నుండో తన కన్నా భూ తల్లి వద్దకు వచ్చి పండగ జరుపుకున్న అందరకీ ధన్యవాదములు.

## వేదాయపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

- చెక్క సాయి సునీల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదానం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచనలు మేరకు నెల్లూరు నగరంలోని స్థానిక వేదయపాలెం సెంటర్లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని స్థానిక కార్పొరేటర్ చెక్క అహల్య సునీల్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత దేశ రాజకీయాల్లో తెలుగు దేశం పార్టీని స్థాపించి పేద ప్రజల కోసం నిరంతరం ఎన్టీఆర్ సేవ చేశారని ఈ సందర్భంగా చెక్కా సాయి సునీల్ కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మహిళా నేత తోట శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## గోడపత్రికల ఆవిష్కరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వచ్చేనెల 1, 2, 3వ తేదీల్లో నెల్లూరు జరిగే సీపీఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున కార్మికులు, కర్షకులు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కోడె రమణయ్య, ఈర్ల తిరుపతయ్య, నాయబ్, మన్నేటి మస్తాన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరటంపాడులో ఘనంగా ఎన్టీయార్ వర్ధంతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులో శనివారం దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పెంచలరావు ప్రసంగిస్తూ సినిమారంగంలో విశేషఖ్యాతి గడించిన రామారావు రాజకీయంలో అశేష ప్రజాదరణ పొందారన్నారు. తెలుగుదేశం పార్టీని స్తాపించిన 9నెలలకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి రికార్డు సష్టించిన మహానేత రామారావు అని ఆయనే కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టి అనేక అనూహ్యసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అనేక పాలనాపరమైన సంస్కరణలు తెచ్చారని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించారని దావా పేర్కొన్నారు. తెలుగుజాతి గౌరవాన్ని దశదిశలా వ్యాపింపజేసిన మమానుబావుడు ఎన్టీయార్ అని, ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకుడు, మాజీ ఉపమండలా



ధ్యక్షుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, మాజీ సర్పంచ్ పటాన్ సాబ్జాన్‌ఖాన్,టిడిపి నాయకులు షేక్ నజీర్, పూనుగుంట జగదీష్, సునీల్, ఉదయ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అశేషఅభిమానకధానాయకుడు ఎన్టీఆర్

## ● సంక్షేమాల, సంస్కరణల ప్రజానాయకుడు ● ఆత్మకూరులో భారీఎత్తున వర్ధంతివేడుకలు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సినీరంగంలో అన్నిరకాల విభిన్న పాత్రలు పోసించి అశేష ఆదరణపొందిన కధానాయకుడు, రాజకీయరంగంలో అనేక సంక్షేమాలు, సంస్కరణలు తెచ్చి విశేషప్రజాదరణ పొందిన ప్రజానాయకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) అని ఆత్మకూరుకు చెందిన తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరులో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఎన్టీయార్ 29వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్తానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో సామాజికసేవా కార్యక్రమాల్లో భాగంగా పెద్దఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి దాదాపు 100యూనిట్ల రక్తాన్ని సేకరించి హాస్పిటల్‌కు అందజేశారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి ప్రసంగిస్తూ తెలుగుజాతి ప్రతిష్టను, ఖ్యాతిని, గౌరవాన్ని, ప్రాధాన్యతను దశదిశలా వ్యాపింపజేసి అంతర్జాతీయస్తాయిలో తెలుగువారికి గుర్తింపు తెచ్చిన యుగపురుషుడు, సినీహీరో, తెలుగుదేశం పార్టీని స్థాపించి 9నెలలకే అధికారం చేపట్టిన నందమూరి తారకరామారావు ప్రజలందరికీ చిరస్మరణీయుడని, ఆయన పాలనలో 2రూపాయలకే కిలోబియ్యం, పక్కాగృహాలు, జనతావస్త్రాలు అందించారని, మాండలిక విధానం, ఏకగవాక్షవిధానం అమలు చేశారని, పటేల్,పట్వారి వ్యవస్థలను రద్దుచేశారని, మహిళలకు ఆస్థిలో సమానహక్కు కల్పించారని, విద్యుత్‌శ్లాబ్‌విధానం అమలుచేశారని చంద్రారెడ్డి కొనియాడారు. ఎన్టీయార్ స్పూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన ఆశయం మేరకు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి నాటినుండి కృషిచేస్తున్నారని, ఎన్టీయార్ మనుమడు నారాలోకేష్‌బాబు పార్టీపటిష్టతకు, కార్యకర్తల సంక్షేమానికి విశేషంగా కృషిచేస్తున్నారని తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, తదితరులు ఎన్టీఆర్ ఖ్యాతిని, ఆయనసేవలను వివరించి కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు సాగునీటిసంఘ చైర్మెన్ మాదాల మస్తాన్‌నాయుడు, తెలుగుదేశం నాయకులు చంద్రా వెంకటసుబ్బా నాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, హయత్‌బాషా, షేక్ రేష్మా, సూరా భాస్కరరెడ్డి (కౌన్సిలర్), ఇందూరు వెంకటరమణారెడ్డి, ఎల్.వి.రమణయ్య, గౌరిపర్తి నాగభూషణమ్మ, కోటేశ్వరమ్మ, మథీన్, మున్నా, పి.శ్రీరాములు, కొలగాని రమేష్, పూనుగుంట శ్రీరాములు, దగ్గుమాటి శివకోటారెడ్డి (కౌన్సిలర్), చల్లా వెంకటేశ్వర్లురెడ్డి, తుమ్మల కొండారెడ్డి, తాటిపర్తి పెంచలయ్య, ప్రవీణ్, దాసరి మధుసూధనరావు, తోడేటి వెంకటయ్య, ఒంటేరు మల్లికార్జున, కొప్పోలు చిన్నపురెడ్డి, అంబటి నాగేశ్వరరావు, కాపా వెంకటసుబ్బయ్య, ఈశ్వరరెడ్డి, షేక్ రబ్బాని, వి.సుమతి, నల్లబోతుల వెంకటేశ్వర్లు, శంకర్‌రెడ్డి, యు.బాలకొండయ్య, గోరీషబ్బీర్, పొన్నూరు హజరత్తయ్య, గౌస్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులందజేసిన బొమ్మిరెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు దివంగత మాజీ ఎమ్మెల్యే బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి, మనుమడు, మాజీ మండలాధ్యక్షుడు డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రనాధ్‌రెడ్డి, బిఎస్ఆర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ షకీలాల తనయుడు,




బిఎస్ఆర్‌ఫౌండేషన్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి బహుమతీప్రధానం గావించారు. క్రికెట్, ఫుట్‌బాల్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలకు ఆయన చేతులమీదుగా బహుమతులందజేశారు. విజేతలకు బహుమతులు, నిర్వహణకు తారక్‌నాథ్‌రెడ్డి సంపూర్ణ సహకారమందించారు. క్రికెట్ పోటీల్లో విజేతలుగా గల్లిబాయ్స్‌టీమ్, ఫుట్‌బాల్ విజేతలుగా ఆత్మకూరు ఫుట్‌బాల్లబ్ టీమ్, వాలీబాల్ విజేతలుగా పెంచలయ్యటీమ్, షటిల్‌పోటీల విజేతలుగా శివకుమార్ అండ్ టీమ్‌లు నిలిచారు. వారికి శుక్రవారం రాత్రి జరిగిన ముగింపుసభలో బహుమతులందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, సిఐటియు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు జి.శివప్రసాద్, నందా శ్రీనివాసులు, వాగాల శ్రీహరి, జిలాని, షేక్ సంధాని, హెచ్.హరికృష్ణ, కావాటి సురేష్, ఆళ్ళ హజరత్తయ్య, మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు 264 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 117 మంది మాత్రమే హాజరైనట్లు పరీక్షల చీఫ్ సూపరిడెంటెండ్, డిపార్టుమెంట్ అధికారులు బాలకేశవులు, యమునాల కీలు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను తహసీల్దారు సుభద్ర తనిఖీ చేశారు. దుత్తలూరులో దుత్తలూరు ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఆయా పరీక్షా కేంద్రాలకు 472 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 276 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం గా ఉండవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో పట్టణంలో నినాదాలతో కూడిన అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఏ.శ్రీనివాసులు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో షేక్ మస్తాన్‌వలి ఆధ్వర్యంలో కార్యాలయాలు, ఆవరణ లో ఉన్న చెత్తాచెదారం. పిచ్చిమొక్కలను శుభ్రం తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షేక్ ముర్తుజాహుస్సేన్, పంచాయతీ ఈవో షేక్ కరీ ముల్లా, ఏపీవో శ్రీనివాసులు, పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె సంప్రదాయాలను గుర్తు చేస్తున్న గొబ్బియాల పండగ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** గొబ్బెమ్మ పండుగలో అమ్మ వారి పూనకంలో భవిష్యవాణి ఇలా చెప్పడం.. గొబ్బెమ్మ పండుగను మండలంలో భక్తి శ్రద్దలతో చిన్నా పెద్ద తేడా లేకుండా వైభవంగా జరుపుకుంటున్నారు. మండలంలోని సైదాపురం ఎస్సీ కాలనిలో ఓ మహిళా భక్తురాలకు అమ్మవారు పూనింది. ఆ వాడ నడివీధిలో విగ్రహం ఏర్పాటు చేసి తనకు నిష్టతో పూజలు జరపాలని ఆ పూనకంలో చెప్పింది. ఈ సందర్భంగా గొబ్బెమ్మను గౌరమ్మగా అని పిలుచుకుంటూ భక్తులు ప్రతి ఏటా అమ్మ వారికి గొబ్బియాలు పాటలు పాడుతూ నేటి తరానికి నాటి తరం సంస్కృతులు నేర్పుతూ పల్లె పండగ సంప్రదాయాలను తెలియజేస్తూ గౌరమ్మ దేవతకు నైవేద్యంగా పొంగలిని ప్రసాదంగా సమర్పించారు. సాయంత్రం అమ్మవారిని ఊరేగింపుతో ఊరేగిస్తూ అమ్మవారు భక్తులకు అందరికీ దర్శనమిస్తూ వెళ్లడం జరుగుతుందని అమ్మవారి ప్రసాదాలు ముడుపులు దొంగలు దోచుకుపోయే విధానం ఉంటుందని తదుపరి అమ్మవారిని జల్దిలో కలవడం జరుగుతుంది.

## అగ్నిప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని నాగేంద్రపురంలో అగ్నిప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన చలమల శివారెడ్డి (45)హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుఝామున మృతిచెందాడు. ఈనెల6వ తేదీన తమ ఇంట్లో పొయ్యిదగ్గర కూర్చొని చలికాచుకుంటుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. మండలనార్పేలోగానే శరీరంకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయనను కుటుంబసభ్యులు స్థానిక ప్రవేటు హాస్పిటల్‌కు తరలించగా గాయాలు తీవ్రంగా ఉన్నందున తిరుపతి హాస్పిటల్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. వెంటనే శివారెడ్డిని తిరుపతి రుయాహాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుఝామున మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని ఆత్మకూరుకు తరలించారు. మృతుడికి భార్య రమాదేవి, ఇద్దరు సంతానం ఉన్నారు. ఆయన మృతితో కుటుంబం శోకసంద్రంలో విలవిలలాడసాగింది. శివారెడ్డి మృతదేహాన్ని పలువురు నాయకులు, బంధుమిత్రులు సందర్శించి ప్రగాఢసంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## లింగనిర్ధారణ నిషేధచట్టంపై అవగాహన సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో లింగనిర్ధారణ నిషేధచట్టం గురించి జిల్లా అదనపు వైద్య,ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ షేక్ ఖాదర్‌వలీ అవగాహన కల్పించారు. పిసిపిఎన్‌డిటి యాక్ట్‌కు సంబంధించి సబ్‌డివిజన్‌స్థాయిలో ఈ సమావేశం నిర్వహించారు. గర్భస్థశిశువుల లింగనిర్ధారణపరిక్షలను నిషేధిస్తూ 1994లో ఈ చట్టం చేశారన్నారు. ఈచట్టం వివరాలను ఆయన తెలిపి అందరికీ అవగాహన కల్పించారు. పుట్టబోయే బిడ్డ ఆడా మగా అని ముందుగా తెలియజేయడం చట్టరీత్యా నేరమని ఆయన పేర్కొన్నారు. గర్భస్థపిండ నిర్ధారణపరిక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి జైలుశిక్షతోపాటు 10వేలరూపాయల జరిమానా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం, ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి, అర్బన్‌పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, పోలీస్, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్‌లోని స్కానింగ్‌గదిని, ఐసిటిసి, టిబి యూనిట్, ల్యాబ్‌లను పరిశీలించారు.

# పరిశుభ్రత ఎక్కడ ఉంటే అక్కడే ఆరోగ్యం

- దేవిడ్ పేటలో భారీ మానవహారం..
- చీపురు పట్టి చెత్తను తొలగించిన ఎంపీ వేమిరెడ్డి
- స్థానిక మహిళలతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇందుకూరుపేట మండలం దేవిస్ పేటలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన భారీ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్థానికంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఎంపీ వేమిరెడ్డి. ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం భారీ మానవ హారంగా ఏర్పడి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారాన్ని రాష్ట ప్రభత్వం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు అయి ప్రతి ఒక్కరు పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. దైనందిన జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎంపి ప్రభాకర్ రెడ్డి సూచించారు. గ్రామస్థులు బహిరంగ బహిర్భూమికి వెళ్లకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలన్నారు. మరుగుదొడ్లు లేనివారికి అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి నిర్మించుకునేలా చూడాలన్నారు. స్వచ్ఛత ఒక్కరోజుకు పరిమితం కాదని, ఇది మన జీవితంలో భాగం కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. ప్రతి నెలా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛత సాధించడం పెద్ద విషయం కాదన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాగావారిపాలెం గిరిజన కాలనీలో నిర్వహించిన ఎన్‌టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి పాల్గొని ఎన్‌టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజనులకు దోమతెరలు పంపిణి చేశారు. ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు జాతి గర్వించదగ్గ మహా నాయకులని, ఆయన వల్లే తెలుగుజాతికి ఇంత గుర్తింపు వచ్చిందన్నారు. ఎన్‌టీఆర్ అనే మూడు అక్షరాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ దిశ దశలను మార్చాయన్నారు. ఆయన మనువడిగా నారా లోకేష్ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఎన్‌టీఆర్ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. దేశంలోనే తొలిసారిగా స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిదేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, భారీ స్థాయిలో మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

# తెలుగువారు గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగువారు గర్వించదగ్గ వ్యక్తని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో టీడీపీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారన్నారు. బడుగు, బలహీనవర్గాలకు సముచితస్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయన అడుగ జాడల్లో ప్రతిఒక్కరు నడవాల్సి ఉందన్నారు. అనంతరం వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి నివాసంలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, నాయకులు షేక్ రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, నరసింహా, ఓబులరెడ్డి, సంధానీ, గడ్డం వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులు, బొజ్జా శ్రీనివాసులు, శివకృష్ణ, తుమ్మల కిరణ్, సందని తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన కలెక్టర్ ఆనంద్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆనంద్ శనివారం పిడతా పోలూరు గ్రామపంచాయతీ రావడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ వర్మీ కంపోస్ట్ వద్ద పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారులు శ్రీధర్‌రెడ్డి, ఎంపీడీవో నాగమణి, స్థానిక పంచాయతీ అధికారులు ఆయన వెంట ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంపై కలెక్టర్‌తోపాటు అధికారులు అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని ఆ దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల విషయంలో అధికారులు శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు దండు శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శేషగిరి, పంచాయతీ పాలకులు తదితరులు పాల్గొన్నారు.

# నర్తకి సెంటర్లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

## నివాళులర్పించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి రమేష్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ నందమూరి తారక రామారావు అని, తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9నెలల్లో కాలంలోనే ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన ఎన్టీఆర్.. పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచారని ఆయన సేవలు చిరస్మరణీయని టిడిపి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీమంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డిలు అన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు 25వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. ఈ రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని రక్త దానం చేశారు. అనంతరం మూలపేట, నర్తకి సెంటర్ లోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. నెల్లూరు నర్తకి సెంటర్లో తాళ్లపాక రమేష్‌రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్‌తో పాటు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలు దిక్కుల చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ముఖ్యమంత్రిగా ఎన్నో నూతన సంస్కరణలను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్లపాక అనురాధ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పలువురు కార్పొరేటర్లు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుభానిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు షైన్ హాస్పిటల్లో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న 4వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు సందాని జీలు సోదరుడు సుభాని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సుభాని మాట్లాడి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని చంద్రశేఖర్‌రెడ్డి వారికి ధైర్యం చెప్పారు. అధైర్యపడ వద్దని పార్టీ అండగా ఉంటుందని సుభాని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వెంట వైసిపి జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా యువజన అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, వైఎస్ఆర్సిపి నాయకులు సందాని, జీలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి



- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ఎన్టీఆర్ చిరస్మరణీయుడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్
- బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్ దివి శివరాం
- రక్తదాన శిబిరం ప్రారంభించిన ఇంటూరి నాగేశ్వరరావు, కంచర్ల శ్రీకాంత్, దివి శివరాం




**కందుకూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ధన్యాసి మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు. శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యేగా పాల్గొనటం తన అదృష్టమని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు, యువ నాయకులు నారా లోకేష్ పార్టీని రాష్ట్రాన్ని దిగ్విజయంగా నడుపుతున్నారని వివరించారు. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని ఒక ప్రభంజనం అని అటు సినిమా రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలోనూ ఆయన నెంబర్ వన్ గా నిలిచారు. సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలు పోషించి చిరస్థాయిగా నిలిచారని రాజకీయ రంగంలో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి రికార్డ్ సృష్టించారని పేర్కొన్నారు. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, స్త్రీలకు సమాన ఆస్తి హక్కు ఇలాంటి ఎన్నో సంస్కరణ ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావుని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో నన్ను శాసనసభ్యునిగా గెలిపించిన ప్రజలకు ఎప్పటికీ రుణ పడి ఉంటానని తెలిపారు. పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఎటువంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కందుకూరు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడుపుతానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ చిరస్మనుడిగా నిలిచిపోయే నాయకుడు నందమూరి తారకరామారావు అని తెలిపారు. ఢిల్లీని గజగజలాడించడమే కాకుండా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావుని, సంక్షేమానికి సరికొత్త అర్ధాన్ని తీసుకొచ్చారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారని ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులు అని చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబుని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకులు నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని, నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ మహిళలకు డ్వాక్రా రుణాలు వంటి పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు. డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన మహానీయుడు శ్రీ నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. ప్రతి తెలుగువాడు గర్వంగా చెప్పుకునేలా పరిపాలనందించి, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, సామాన్యుడు రాజకీయాలకు వచ్చాడు అంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు. పేదల సంక్షేమ తమ ధ్యేయంగా అప్పట్లో పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకం, అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదల ముఖంలో చిరునవ్వు చూడటం జరిగిందని డాక్టర్ దివి శివరాం తెలియజేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు. కందుకూరు నియోజకవర్గం లో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 260 మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగునాడు పారామెడికల్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## కందుకూరు పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం : ఎమ్మెల్యే

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు మున్సిపాలిటీ చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనము సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ.. నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతినెల మూడవ శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించింది అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్,



అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట పోలిస్ స్టేషన్ నందు ఎస్ఐ బోజ్య నాయక్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిట్రగుంట ఎస్సై మాట్లాడుతూ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలి వారి సిబ్బందితో కలిసి శుభ్ర పరిచినట్లు ఆయన తెలిపారు.

## ఆరవేడుజంగాలపల్లిలో ఎన్టీఆర్ వర్ధంతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం ఆరవేడుజంగాలపల్లిలో శనివారం తెలుగుదేశం వ్యవస్థాపకులు, ప్రముఖ సినీహీరో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆత్మకూరు మండల తెలుగుయువత అధ్యక్షుడు తలచీరు బాబునాయుడు ఆధ్వర్యంలో గ్రామ యువత ఈకార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి వారంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బాబునాయుడు ప్రసంగిస్తూ సినీరంగంలో, రాజకీయరంగంలో అత్యంత పేరుప్రఖ్యాతులు పొందిన మహామహుడు ఎన్‌టిరామారావు అని, ఆయన తెలుగుదేశం స్థాపించి రాష్ట్రంలో జైత్రయాత్ర నిర్వహించి 9నెలలకే ఉమ్మడి ఆంధ్రప్రదేశంలో అధికారం చేపట్టారన్నారు. రెండు రూపాయలకే కిలోబియ్యం, పక్కాగృహాలు, 25రూపాయలకే జనతావస్త్రాలు, విద్యుత్‌శ్లాబ్ విధానం తదితర విభిన్న ప్రజోపయోగ సంక్షేమ కార్యక్రమాలు అమలుచేవారన్నారు. ప్రజలకు పాలన చేరువచేయాలన్న లక్ష్యంగా మండలాల వ్యవస్థ తెచ్చారని, సింగిల్‌విండో విధానం అమలుచేశారని, పటేల్, పట్వారి వ్యవస్థలను రద్దుచేశారని, మహిళలకు ఆస్థిలో సమానహక్కు కల్పించారని బాబునాయుడు కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయసాధన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశేషంగా కృషి సాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైడి నాగరాజు, తలచీరు ఆదిశేషయ్యనాయుడు, మక్కెన కొండపనాయుడు, తలచీరు చిన్నబాబునాయుడు, కొల్లి వెంగయ్యనాయుడు, గ్రామానికి చెందిన ఐటి ఉద్యోగయువత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.